# ఐఏఎఫ్‌సీ ఆధ్వర్యంలో డాలస్‌లో ఓసీఐ క్యాంపు: ప్ర

19-08-2016 17:45:49

**డాలస్:** ఇండియన్ అమెరికన్ ఫ్రెండ్‌షిప్ కౌన్సిల్ (ఐఏఎఫ్‌సీ), ఇండియా అసోసియేషన్ ఆఫ్ నార్త్ టెక్సాస్ (ఐఎఎన్‌టి), డిఎఫ్‌డబ్ల్యు ఏరియా ఇండియన్ అమెరికన్ కమ్యూనిటీ సంస్థల తోడ్పాటుతో శనివారం డాలస్‌లో ఓవర్సీస్ సిటిజెన్స్ ఆఫ్ ఇండియా(ఓసీఐ) క్యాంపు నిర్వహిస్తున్నట్టు అధ్యక్షుడు డాక్టర్ ప్రసాద్ తోటకూర తెలిపారు. ఓసీఐ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలని అనుకుంటున్నవారు కాన్సులేట్ జనరల్ ఆఫ్ ఇండియా, హ్యూస్టన్ కార్యాలయంతో కలిసి నిర్వహిస్తున్న ఈ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. డాలస్‌లోని సెంట్రల్ ఎక్స్‌ప్రెస్ వేలో ఉన్న పార్క్‌ప్లాజా టవర్ 5వ అంతస్తులో ఉదయం 9:30 నుంచి సాయంత్రం 4:00 గంటల వరకు ఈ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. అమెరికా పాస్‌పోర్టుల కలిగి ఓసీఐ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలనే భారత సంతతి వారికి ఇది ఉపయోగకరమని ప్రసాద్ వివరాలందించారు. అమెరికా పాస్‌పోర్టు కలిగి ఓసీఐ కార్డుల కోసం అప్లై చేయాలనుకుంటున్నవారు ఓఐసీ దరఖాస్తులను నింపి అవసరమైన ధ్రువపత్రాలతో క్యాంపునకు హాజరుకావాలని సూచించారు. వీటిని కాన్సులేట్ అధికారులు పరిశీలించి తగు సలహాలు ఇస్తారు. దరఖాస్తులను నింపడానికి సంబంధించిన సమాచారం కోసం ఈ కింది లింకుపై క్లిక్ చెయ్యండి...

https://www.in.ckgs.us/oci/how-to-apply.shtml

**మరిన్ని వివరాలకు సంప్రదించాల్సిన నెంబర్లు...**

**ఐఎఎఫ్‌సి ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్: తయ్యబ్ కుందవాలా 469-733-0859**

**ఐఎఎఫ్‌సి కార్యదర్శి: జాన్ హేమండ్ 972-904-5904**

**ఐఎఎన్‌టి ప్రెసిడెంట్: ఇందు మందాడి 214-566-3159**

**ఐఎఎన్‌టి ప్రెసిడెంట్-ఎలక్ట్: సల్మాన్ ఫర్షోరీ 469-585-210**